## 47

# శక్తిమంతమైన దేవునిలో గల (ఆత్మ)విశ్వాసము

## (యెషయా 50)

దేవుడు వారి రక్షకుడు మరియు విమోచకుడై యుండెనను సత్యము గూర్చి ప్రజలు మననముచేయుచుండగా (49:26), "అలాగైతే, మేమెందుకు చెరగా కొనిపోబడవలెను?" అని శంసయము ప్రశ్నించుటకు వారు ఉన్ముఖులైయుండవచ్చును. గనుకనే జవాబు 50:1-3 వచనములలో వెంటనే ఈయబడియున్నది. ఈ వచనములు ముందరి చర్చకును దాని తరువాత వచ్చు చర్చకును మధ్య ఒక అనుసంధానమును సమకూర్చుచున్నవి. దేవుని నుండి వేరగుటకు అతిక్రమమే కారణము, కానీ యూదా విషయంలో అదే తుది పలుకు కాదు. తన సేవకుడు ఆత్మస్థైర్యముతో ఆయన యొక్క బృహత్కార్యమును నెరవేర్చుటకు దేవుడు అతనికి అదివరకే అధికారమిచ్చియున్నాడు (4-11 వచనాలు).

### విడిపించునట్లు దేవునికి ఇచ్ఛ మరియు శక్తి కలవు (50:1-3)

యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు
-నేను మీ తల్లిని విడనాడిన పరిత్యాగ పత్రిక ఎక్కడనున్నది?
నా అప్పులవారిలో ఎవనికి మిమ్మును అమ్మివేసితిని?
మీ దోషములనుబట్టి మీరు అమ్మబడితిరి
మీ అతిక్రమములనుబట్టి మీ తల్లి పరిత్యాగము చేయబడెను.
నేను వచ్చినప్పుడు ఎవడును లేకపోనేల?
నేను పిలిచినప్పుడు ఎవడును ఉత్తరమియ్యకుండనేల?
నా చెయ్యి విమోచింపలేనంత కురచయై పోయెనా?
విడిపించుటకు నాకు శక్తిలేదా?
నా గద్దింపుచేత సముద్రమును ఎండబెట్టుదును
నదులను ఎడారిగా చేయుదును
నీళ్లు లేనందున వాటి చేపలు కంపుకొట్టి దాహముచేత చచ్చిపోవును.
ఆకాశము చీకటి కమ్మజేయుచున్నాను
అవి గోనెపట్ట ధరింపజేయుచున్నాను.

యూదా దేశబహిష్కృతురాలగునట్లు అనుమతించుటలో గల కారణము యూదా యెడల దేవునికి ప్రేమ లేకపోవడము ("విడాకులు") లేక బలహీనత ("అమ్మివేయుట") కాదు (1 వచనం). అవిశ్వాసురాలైన తన భార్య యెడల హోషేయ ఎలా ప్రవర్తింపవలెనో వర్ణించుచూ, ఇశ్రాయేలు యెడల దేవుడు కలిగియుండిన అందోళన ఎలాంటిదో హోషేయ గ్రంథం చక్కగా విశదీకరించుచున్నది. దేశబహిష్కరణకు గల కారణము మొదటి వచనము ముగింపులో తెలుపబడియన్నది: "మీ దోషములనుబట్టి మీరు అమ్మబడితిరి, మీ అతిక్రమములనుబట్టి మీ తల్లి పరిత్యాగము చేయబడెను." "దోషములు" హృదయమందలి

వక్రబుద్ధిని సూచించుచున్నవి. “అతిక్రమములు” దేవునికి విరోధముగా గల బుద్ధిపూర్వకమైన తిరుగుబాటుతనమును సూచించుచున్నవి.[1] వాస్తవమేమనగా దేవుడు తన ప్రజలను విడిచిపెట్టలేదు; వారే ఆయనను విడిచిపెట్టారు!

2–3 వచనములలో గల వివరము, ఇశ్రాయేలీయుల నిర్గమ సమయములో దేవుడు ఐగుప్తులోచేసిన శక్తిమంతమైన ఆయన కార్యములను ఈ రూపకాలంకారము మనకు మరలా గుర్తుచేయచున్నది. హెబ్రీయులు పొడి నేలపై నడిచివెళ్లుచు ఎర్ర సముద్రమును దాటునట్లు ఆయన దానిని రెండు పాయలుగా చేసాడు (నిర్గమకాండము 14:21); నైలు నదిలోని జలచరములన్నియు చచ్చిపోయినందువలన అది రక్తసిక్తమగునట్లు చేసాడు (నిరమకాండము 7:20, 21); దేశమంతయు కటిక చీకటి కమ్ముకొనునట్లు చేసాడు (నిర్గమకాండము 10:21, 22).

## సేవకుని ఆత్మవిశ్వాసము (50:4–11)

4–11 వచనములు సేవకుని మూడవ పాట అని పండితులలో అత్యధికులు చెప్పుదురు.[2] మాటలాడుచున్నవాడు సేవకుడే అని 10వ వచనంలో గుర్తింపబడుచున్నాడు. ఈ దేవోక్తి యెషయా చేత వ్రాయబడలేదు, కానీ ఇశ్రాయేలీయలు బబులోను దేశములో చెరగా నుండిన సమయంలో రచింపబడినదని సూచించుచూ, అది వారి కొరకు ఉద్దేశింపబడినదని కొందరు వ్యాఖ్యానకర్తలు చెప్పుదురు.[3] మొదట్లో, ఈ హేతువాదము, భవిష్యత్తును తెలియజెప్పెడి ప్రవచనమునకు వ్యతిరేకముగా నుండిన భావమునుబట్టి కలిగినది. నిశ్చయముగా, చెరలో నుండినవారు వారి స్వదేశమునకు తిరిగి వచ్చునట్లు కోరెషు అనుమతించుటకు 150 సం. లకు మునుపే ప్రకటించగలిగిన దేవుడు ఇక్కడ మనము చూచుచున్న వివరములను సహితము సమకూర్చగలడు.

అలసినవానిని మాటలచేత ఊరడించు జ్ఞానము నాకు కలుగునట్లు
శిష్యునికి తగిన నోరు యెహోవా నాకు దయచేసి యున్నాడు
శిష్యులు వినునట్లుగా నేను వినుటకై ఆయన ప్రతి
    యుదయమున నాకు విను బుద్ధి పుట్టించుచున్నాడు.
ప్రభువగు యెహోవా నా చెవికి విను బుద్ధి పుట్టింపగా
    నేను ఆయనమీద తిరుగుబాటు చేయలేదు
వినకుండ నేను తొలగిపోలేదు.
కొట్టువారికి నా వీపును అప్పగించితిని
వెండ్రుకలు పెరికివేయువారికి నా చెంపలను అప్పగించితిని
ఉమ్మివేయువారికిని అవమానపరచువారికిని ముఖము దాచుకొనలేదు
ప్రభువగు యెహోవా నాకు సహాయము చేయువాడు గనుక నేను సిగ్గుపడలేదు
నేను సిగ్గుపడనని యెరిగి
నా ముఖమును చెకుముకిరాతివలె చేసికొంటిని.
నన్ను నీతిమంతునిగా ఎంచువాడు ఆసన్నుడై యున్నాడు
నాతో వ్యాజ్యెమాడువాడెవడు?
మనము కూడుకొని వ్యాజ్యెమాడుదము
నా ప్రతివాది యెవడు?
అతని నాయొద్దకు రానిమ్ము.

ప్రభువగు యెహోవా నాకు సహాయము చేయును
నామీద నేరస్థాపనచేయువాడెవడు?
వారందరు వస్త్రమువలె పాతగిలిపోవుదురు
చిమ్మెట వారిని తినివేయును.

"యెహోవా" (*Adonay;* YHWH) (4 వచనం) "దేవుడైన యెహోవా" అనియు (JB), "సార్వభౌముడైన దేవుడు" అనియు (NIV), "బోధకుడైన, దేవుడు" అనియు (MSG[4]) అనువదింపబడినది. ఇదే పదము ఈ గ్రంథంలో మరొక చోట కూడ అగుపించును.[5] కానీ ఇంతకు మునుపటి సేవకుని పాటలలో కాదు. దీనిని మనమిక్కడ నాలుగు పర్యాయములు చూడగలము, ప్రతిసారి నొక్కివక్కాణింపబడుచున్నట్లు గమనించగలము (4, 5, 7, 9 వచనాలు). "సంయుక్తమైయున్న ఈ నామము సేవకుని మాటలకు వైభవోపేతమునైనది మరియు మనస్సులో వేయబడు చెరగని ముద్రను సూచించు వాతావరణమును జోడించుచున్నదని" యంగ్ చెప్పుచున్నాడు.[6]

"అలసినవానిని మాటలచేత ఊరడించు జ్ఞానము కలుగునట్లు" దేవుడు "శిష్యునికి తగిన నోరు" ఆయనకిచ్చాడని సేవకుడు చెప్పుచున్నాడు. "నేర్పించుటకు" (*limmud*) అని అర్థమిచ్చు హెబ్రీ పదము "శిష్యులు" అను పదమునకు మూలపదమై యుండి ఈ రూపములో అరుదుగా అగుపించను.[7] దేవుడు సేవకుని "నోరు"ను మరియు "చెవి"ని తన ఆధీనములో ఉంచుకొనుచున్న విధానమును గమనించినట్లయితే సేవకుడు భవిష్యత్తును తెలిపెడి దేవుని ప్రతినిధియై యున్నాడని స్పష్టమగుచున్నది.[8] దేవుని నుండి పొందుకొనిన సందేశమునకు సేవకుడు విధేయుడై యుండెను (5 వచనం).

6వ వచనంలో సలహా ఇవ్వబడిన చర్యల చేత బహిరంగముగా కించపరచుట యను విషయము పాత నిబంధనలో మరొక చోట పేర్కొనబడియున్నది.[9] యేసు క్రీస్తు ఇదే విధమైన అనాదరణకు గురయ్యాడు (మత్తయి 26:67; 27:30). దేవుని ప్రవక్తలు తరుచుగా దూషింపబడ్డారు.[10]

7-9 వచనములలో, "ప్రభువగు యెహోవా నాకు సహాయము చేయువాడు" (7, 9 వచనాలు) అనియు "నన్ను నీతిమంతునిగా ఎంచువాడు ఆసన్నుడై యన్నాడు" అనియు (8ఎ వచనం) చెప్పుచూ సేవకుడు తన (ఆత్మ)విశ్వాసమును అగుపర్చాడు, "ఇట్లుండగా ఏమందుము? దేవుడు మన పక్షమున నుండగా మనుకు విరోధి ఎవడు?" అని రోమా 8:31లో ఇవ్వబడిన వాగ్దానమును ఇది మనకు గుర్తుచేయుచున్నది. ఇంతేగాక పాపియైన మానవుని చేత వినియోగింపబడు ఏ శక్తియైనను "ప్రభువైన క్రీస్తుయేసునందలి దేవుని ప్రేమ నుండి మనలను ఎడబాపనేరవని" కూడా పౌలు రూఢిగా చెప్పుచున్నాడు (రోమా 8:39).

మీలో యెహోవాకు భయపడి ఆయన సేవకునిమాట వినువాడెవడు?
వెలగులేకయే చీకటిలో నడచువాడు
యెహోవా నామమును ఆశ్రయించు తన దేవుని నమ్ముకొనవలెను.
ఇదిగో అగ్ని రాజబెట్టి అగ్నికొరవులను మీచుట్టు
పెట్టుకొనువారలారా,
మీ అగ్ని జ్వాలలో నడువుడి
రాజబెట్టిన అగ్ని కొలవులలో నడువుడి

నా చేతివలన ఇది మీకు కలుగుచున్నది
మీరు వేదనగలవారై పండుకొనెదరు.

భక్తిశ్రద్ధలకును, విధేయతకును, మరియు దేవునిపై ఆధారపడుటకును 10వ వచనం ఒక పిలుపైయున్నది. మనము ఈ లోకములో ఉన్నంతకాలము నిజముగానే "అంధకారము"లో నడుచుచు "వెలుతురు లేనివారమై" యండవచ్చును, కానీ దేవుడు లోకమునకు వెలుగై యున్నాడు!

దేవుని తోడు నీడ లేకుండా, వారి సొంత బలముపై ఆధారపడి జీవించుటకు ప్రయత్నించువారు, నాశనమగుదురు (11 వచనం). వారికి చివరకు మిగిలేది వేదన మాత్రమే!

---

సూచనలు

[1]ప్రజలు "దోషభరితులై యుండిరి" (1:4) మరియు దేవునికి విరోధముగా "తిరుగబడిరి" (1:2). [2]మొదటి రెండు 42:1–4 మరియు 49:1–13లో కలవు. [3]John T. Willis, *Isaiah,* The Living Word Commentary on the Old Testament (Abilene, Tex.: ACU Press, 1980), 405. [4]Eugene H. Peterson, *The Message* (Colorado Springs, Colo.: NavPress, 2002). [5]"ప్రభూవగు యెహోవా" అను మాటలు 1:24; 3:1, 15; 7:7; 10:23, 24లో కూడ చూడనగును. [6]Edward J. Young, *The Book of Isaiah,* vol. 3, The New International Commentary on the Old Testament (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1972), 298. [7]ఇది ఈ వచనములో రెండు పర్యాయములు మరియు యెషయా 8:16లో ఒక సారి కనబడును. [8]Clyde M. Woods, *People's Old Testament Notes: Isaiah* (Henderson, Tenn.: Woods Publications, 2002), 222. [9]ద్వితీయోపదేశకాండము 25:9; 2 సమూయేలు 10:4; నెహెమ్యా 13:25; యిర్మీయా 20:2; 37:15. [10]మత్తయి 23:30, 31, 34, 37; లూకా 13:34; అపొస్తలుల కార్యములు 7:52.

---

## వాక్యభాగాన్ని బోధించుట

**ఎడ్డీ క్లోయర్**

---

### ❖❖❖ ఆదర్శ అధ్యాపకుడు ❖❖❖
(ఆధ్యాయము 50)

నిస్సందేహంగా, 4–11 వచనములు మెస్సీయను ఆదర్శ అధ్యాపకునిగా, దేవుని చిత్తమును ఆయన ప్రజలకు సమాచారము అనందించువానిగా, సూచించుచున్నవి. ఏదిఏమైనా, సత్యసంబంధియైన ప్రతి అధ్యాపకుడు తన శీలము మరియు వ్యక్తీకరణము ద్వారా ప్రదర్శించాల్సిన లక్షణములు ఈ వర్ణనలో సంఘటితమై యున్నవి. బోధన వెనుక అధ్యాపకుని నైతిక న్యాయవర్తనము దాగియుండును; ఒకని నోటి మాటల వెనుక ఆ మాటలకు నిలయమైన వాని హృదయము దాగియుండును. ఆదర్శ అధ్యాపకుడు కలిగియున్న లక్షణములేమిటి?

*ఆదర్శ అధ్యాపకుడు సత్యముతో నిండియున్న మనస్సు కలిగియుండును.* మెస్సీయ గూర్చియైతే, "అలసినవానిని మాటలచేత ఊరడించు జ్ఞానము నాకు కలుగునట్లు శిష్యునికి తగిన నోరు యెహోవా నాకు దయచేసియున్నాడు" అని చెప్పవచ్చును (4ఎ వచనం).

అధ్యాపకుడు ఒక శిష్యునివలె జీవస్తూ ఏకాగ్రతతో కూడిన చెవులు కలిగియుండును. "శిష్యులు వినునట్లుగా నేను వినుటకై ... నాకు విను బుద్ధి పుట్టించుచున్నాడు" అని మెస్సీయ చెప్పుచున్నాడు (4బి వచనం). అధ్యాపకుడు నేర్చుకొనుటకు మానివేసినట్లయితే అది గొప్ప విషాదాంతమైన విషయమౌతుంది. "ప్రభువగు యెహోవా నా చెవికి విను బుద్ధి పుట్టింపగా నేను ఆయన మీద తిరుగుబాటు చేయలేదు; వినకుండ నేను తొలగిపోలేదు" అని నిజమైన అధ్యాపకుడు మెస్సీయతో కూడ చెప్పగలడు (5 వచనం).

*సత్యము కొరకు శ్రమనొందు హృదయము కలిగియుండును.* అతనికి, బోధనచేయుట కేవలము అతడు ఎన్నుకొన్న ఒక వృత్తిని అభ్యసించుట కాదు. అది జీవితములో జీవించవలసిన విధంగా జీవించుటయై యున్నది; సత్యము కొరకు అతని ప్రాణము పెట్టుటయై యున్నది. "కొట్టువారికి నా వీపును అప్పగించితిని, వెండ్రుకలు పెరికివేయువారికి నా చెంపలను అప్పగించితిని; ఉమ్మివేయువారికిని అవమానపరచువారికిని నా ముఖము దాచుకొనలేదు" అని శ్రమనొందు సేవకుడు చెప్పుచున్నాడు (6 వచనం). ఎవరైనను తాను బోధింప దలచు సత్యము చొప్పున జీవిస్తే తప్ప వరు దానిని సరిగా ఉపదేశించజాలరు. అతడు బోధించుచుండగా, సత్యమును గూర్చిన సమాచారమునందించుటకు అవసరపడు భాదలను అతడు అనుదినము భరింపవలెను.

*దేవుని యెడల ఉండవలసిన విశ్వసనీయతకు తనను తాను నిబద్ధునిగా చేసికొనియున్నాడు.* సత్యమును చాటించుటకు మార్గములను అన్వేషించుచు సత్యమునకు కర్తయైనవాడు అతనిని ఆదుకొనునను నిండైన ఆత్మస్థైర్యముతో అతడు నిండుగా జీవించును. "ప్రభువగు యెహోవా నాకు సహాయము చేయువాడు, గనుక, నేను సిగ్గుపడలేదు; నేను సిగ్గుపడనని యెరిగి, నా ముఖమును చెకుముకిరాతివలె చేసికొంటిని" అని అధ్యాపకుడు చెప్పగలడు (7 వచనం). "నన్ను నీతిమంతునిగా ఎంచువాడు ఆసన్నుడై యున్నాడు; నాతో వ్యాజ్యెమాడువాడెవడు?" అని చెప్పుచూ, అతడు వ్యతిరేకతను (ఆత్మ) విశ్వాసముతో ఎదుర్కొనగలడు (8ఎ వచనం). విశ్వసనీయుడైన అధ్యాపకుడు అహంకారమును విడచి అణకువను ఒలికించును మరియు స్వయంశక్తి మీద కన్న దేవుని మీదనే ఆధారపడును.

*సత్యము జయిస్తుంది, తప్పు ఓటమిపాలౌతుందనుచు సాయపడు విశ్వాసముతో జీవించును.* "ప్రభువగు యెహోవా నాకు సహాయము చేయును; నా మీద నేరస్థాపనచేయువాడెవడు? వారందరు వస్త్రమువలె పాతగిలిపోవుదురు; చిమ్మెట వారిని తినివేయును" అని ఆయన చెప్పును (9 వచనం). పొరపాట్లు మరియు అబద్ధమను అత్యుత్సాహ జ్వాలల చుట్టూ గుమికూర్చువారు వాటి చేతనే దహించివేయబడుదురని నిజమైన అధ్యాపకుడు అర్థంచేసికొంటాడు. వెలుగు, నిరీక్షణ, మరియు సమాధానమునకు అందుబాటులో గల ద్వారము దేవుని స్వరములో ఉంచబడు నమ్మకము మరియు ఆ స్వరమునకు చూపింపబడు విధేయత యను ద్వారము మాత్రమే. "మీలో యెహోవాకు భయపడి, ఆయన సేవకుని మాట వినువాడెవడు? వెలుగులేకయే చీకటిలో నడుచువాడు, యెహోవా నామమును ఆశ్రయించి తన దేవుని నమ్ముకొనవలెను" అని ప్రవక్త రచించాడు (10 వచనం).

లోకమునకు సరైన అధ్యాపకులు – శిష్యత్వ వాతావరణములో, శిష్యత్వము పట్ల గల ప్రగాఢ వాంఛను అగుపరచు అనునది జీవితములో సత్యమునకు కర్తయైనవాని యెడల గల నిజ నిబద్ధతతో, మరియు చివరకు సత్యము తప్ప మరేదియును జయించదను చపలచిత్తములేని

(ఆత్మ)విశ్వాసముతో సత్యమునకు సంబంధించిన సమాచారమునందించువారు – అత్యవసరమై యున్నారు. దేవుడు మనకు ఇటువంటి అధ్యాపకులను అనుగ్రహించునుగాక?

దేవుడు మనలను విడిపింపగలడా?
ఆయన సర్వశక్తిమంతుడై యున్నాడు.
ఆయన తన కృపాతిశయములో దీర్ఘశాంతుడై యున్నాడు.
ఆయన తన విశ్వసనీయతలో లోపములేనివాడై యున్నాడు.